తెలుగు దినపత్రిక
# సిద్ధిపేట పవర్
ప్రతిక్షణం ప్రజల పక్షం

విలేకరులు కావలెను

తెలుగు రాష్ట్రాల నుండి విడుదలవుతున్న సంచలన సమాచార దినపత్రిక 'సిద్ధిపేట పవర్' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్ లు ఆర్సి ఇంచార్జ్ లు కావలెను

ఆసక్తి ఉన్నవారు వెంటనే సంప్రదించండి

ఫోన్: 9866338848

www.siddipetpower.com

శనివారం | 22-02-2025 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు | సంపుటి 01 | సంచిక 35 | వెల : 06 రూ

# ఆందోళనలో ఉన్న అన్నదాతలను ఆదుకోవాలి

- రంగనాయక సాగర్ లో రెండు విడుతలుగా నీటిని పంపింగ్ చేయాలి...
- రైతుల ప్రయోజనాల దృష్ట్యా నీటిని పంపింగ్ చెయండి..
- యాసంగి పంట కాలం పూర్తి అయ్యేంత వరకు పంట పొలాలకు సాగునీటిని అందించాలి...
- మిడ్ మానేరు నుండి రంగనాయక సాగర్ లోకి మరో 2.5 టి ఎం సి ల నీటిని పంపింగ్ కు ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వండి..
- రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి లేఖ ద్వారా రైతుల పక్షాన విజ్ఞప్తి చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట పవర్ దినపత్రిక: సిద్ధిపేట నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని. ఈ యేట యాసంగి పంటకాలం పూర్తి అయ్యే వరకు సాగు నీటిని అందించాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి రైతుల పక్షాన లేఖ ద్వారా కోరిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు నియోజకవర్గం లో గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి పంటకు నియోజకవర్గ ప్రాంతం లోని రంగనాయక సాగర్ కాల్వల ద్వారా రైతుల పంట పొలాలకు సాగు నీటిని అందిస్తున్నామని లేఖలో పేర్కొన్నారు..దాని వలన రైతులకు మంచి పంట రాబడి పెరిగింది. రంగనాయక సాగర్ కింద ఇలా ప్రతి యేటా గణనీయంగా పంట రాబడి పెరుగుతుందన్నారు. ఈ ఏటా 50వేల ఎకరాల పంట ఉన్నదని లేఖ లో పేర్కొన్నారు. రంగనాయక సాగర్ లో ఇటీవల మీరు 2.4 టి ఎం సిల నీళ్లు పంపింగ్ చేశారని ప్రస్తుతం రంగనాయక సాగర్ లో 1.85 టీ ఎం సి ల నీరు మాత్రమే అందుబాటులో ఉన్నాయని చెప్పారు.. యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందాలి అంటే ఇంకా 2.5 టి ఎం సి ల నీళ్లు అవసరం ఉన్నాయన్నారు . కావున మిడ్ మానేరు నుండి రెండు విడుతలుగా రంగనాయక సాగర్ లోకి నీళు పంపింగ్ చేయాలనీ ఇరిగేషన్ అధికారులను ఆదేశించగలరని విజ్ఞప్తి చేశారు.రైతు లు సాగు నీళ్లు లేక తీవ్ర ఆందోళన లో ఉన్నారని గుర్తు చేసారు..గత నాలుగు సంవత్సరాల నుండి యాసంగి కి రైతులకు సాగు నీరు అందించినట్లు గా ఈ యాసంగి పంట కాలం పూర్తి అయ్యేఅంత వరకు రైతుల పంట పొలాలకు సాగు నీరు అందిచాలని సిద్ధిపేట నియోజకవర్గ రైతుల పక్షాన తమరికి విజ్ఞప్తి చేయుచున్నట్లు లేఖ ద్వారా కోరారు...

# హత్య కేసులో నిందితుడు అరెస్ట్



సిద్ధిపేట పవర్ దినపత్రిక: నిందితుని వివరాలు పర్వతం రాజు తండ్రి పెంటయ్య, వయస్సు 40 సంవత్సరములు, నివాసం బుడిగె జంగాల కాలనీ రేకుర్తి గ్రామం, కరీంనగర్ పట్టణం కెసిఆర్ నగర్ కి చెందిన బోదాసు సంధ్య, ఇచ్చిన ఫిర్యాది తన బర్త బోదాసు శ్రీనువాసు ను హత్యా చేసిన నిందితుడి పర్వతం రాజు తండ్రి పెంటయ్య మృతుడికి మధ్య స్నేహం కలదు. నిందితుడు గత కొంతకాలంగా తన బార్య పిల్లతో దూరంగా ఉంటునాడు . 19.02.2025 నాడు నిందితుడికి మృతుడు బోదాసు శ్రీనివాస్ కనిపించగా అతనిని నర్సాపూర్ చౌరస్తాలో గల నూతనంగా నిర్మిస్తున్న బిల్డింగులోకి తీసుకొని వెళ్లి శ్రీనివాస్ కూ బాగా మద్యం తాగించి అతను తాగి పడిపోగానే ఆతనితో హెూమియో సెక్స్ చేస్తుండగా శ్రీనివాస్ కి మేలుకువ్వ వచ్చి ఇలా చేస్తున్నావని ప్రతిఘటించగా పై నిందితుడు శ్రీనివాస్ నూ కర్రతో కొట్టి చంపినాడు. తర్వాత అక్కడినుండి పారిపోగా ఈరోజు సిద్ధిపేట టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఉపేందర్, మరియు సిబ్బందితో కలిసి నిందితున్ని పట్టుకొని విచారించి అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగింది. సిద్ధిపేట ఏసీపీ మధు, ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్లమ్మ తల్లికి పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం

- వికారాబాద్ జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన
- రేణుకా ఎల్లమ్మ ఆలయ సందర్శన
- రేవంత్ రెడ్డికి అమ్మవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం వికారాబాద్ జిల్లాలో పర్యటించారు. దుద్యాల మండలం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రస్తుతం పోలేపల్లిలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రికి ఆలయ వర్గాలు ఎల్లమ్మ తల్లి చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు పొంగులేటి, జూపల్లి, దామోదర రాజనర్సింహ తదితరులు కూడా పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జరగాలి !!

సిద్ధిపేట పవర్ దినపత్రిక: ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 నుండి మార్చి 25 వరకు ఇంటర్ వార్షిక పరీక్షల నిర్వహణకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 43 పరీక్షా కేంద్రాల్లో 20595 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో ఫస్ట్ ఇయర్ స్టూడెంట్లు 9770, సెకండ్ ఇయర్ 10815 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన




నిఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి,ఇందుకోసం కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను



మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్ఫోన్ తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీఓలు సధానందం, చంద్రకళ, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవీందర్ రెడ్డి, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్వాన్ కుమార్ ,విద్యుత్ శాఖ ,ఆర్టీసీ, పోస్టల్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

- బిఆర్ఎస్ పార్టీ తరపున ఎన్నికలలో నిలబడే నాయకులే కరువయ్యారు
- అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్
- బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులను గెలిపించండి
- సిద్దిపేట జిల్లా బిజెపి నూతన అధ్యక్షులు బైరి శంకర్



సిద్దిపేట పవర్ దినపత్రిక: స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగరవేసి బిజెపి సత్తా చూపుతామని సిద్దిపేట జిల్లా బిజెపి నూతన అధ్యక్షుడు బైరి శంకర్ అన్నారు. శుక్రవారం సిద్దిపేట భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి తో కలిసి ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. తనను సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి, కేంద్ర హెూం, సహాయక శాఖ మంత్రి బండి సంజయ్, మల్కాజ్గిరి నియోజకవర్గ పార్లమెంటరీ సభ్యులు ఈటల రాజేందర్, మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, జాతీయ అధ్యక్షులు లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూది శ్రీకాంత్ రెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి పార్టీకి అహర్నిశలు కృషి చేస్తూ కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ఒక సామాన్య కార్యకర్త లాగా అందరితో కలిసి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. ఒక సైనికుడిలా పార్టీ నియమాలకు కట్టుబడి పార్టీకి విధేయుడుగా పని చేస్తానని ప్రమాణం చేశారు. రాబోయే స్థానిక ఎన్నికలలో సిద్దిపేట బాల్దియ పై బిజెపి జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భారత రాష్ట్ర సమితి తరపున ఎన్నికలలో నిలబడే నాయకులే కరువయ్యారన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు నెరవేర్చకుండా ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజలందరూ వ్యతిరేకతో చూపుతున్నారన్నారు. ఈనెల 27వ తేదీన జరిగే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్య, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి చెన్నమనేని చిన్నమైల్ అంజిరెడ్డి లను మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. జిల్లాలో విస్తృతంగా కార్యకర్తల తో కలిసి ప్రచారం చేసి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గుండ్ల జనార్ధన్, మైపాల్, తోడుపునూరి వెంకటేశం, బంధరం కనకరాజు, జనగామ శ్రీనివాస్, అక్కి సంతోష్, కెమ్మసారం సంతోష్, సురేష్,మహేష్, వెంకట్, కృష్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు సిద్దిపేట లోని శక్తి గార్డెన్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా సభ



సిద్దిపేట పవర్ దినపత్రిక: మెదక్ నిజాంబాద్ కరీంనగర్ ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టబద్రుల సత్తా చాటి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపిద్దామని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్దిపేటలో మొట్టమొదటిసారిగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అట్టి ఆత్మీయ సమ్మేళనానికి మంత్రులు కొండ సురేఖ పొన్నం ప్రభాకర్ దామోదర్ రాజనర్సింహ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి తదితరులు హాజరవుతారని అన్నారు. ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం సిద్దిపేట పట్టణంలోని శక్తి గార్డెన్ లో సాయంత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుందని అన్నారు. బిజెపి బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు తగిన బుద్ధిని ప్రజలు చెప్తారని అన్నారు. ఎన్నికల్లో ప్రజలకు నిరుద్యోగులకు మహిళలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని అన్నారు. నిరుద్యోగులకు 55 వేలకు పైగా ఉద్యోగాలు అందించామని అన్నారు. రేపు జరగనున్న ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం విజయవంతం చేసేందుకు పట్టభద్రులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు శ్రేణులు నిరుద్యోగులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు గంప మహేందర్ గోపికృష్ణ జిల్లా మహిళా అధ్యక్షురాలు ముద్దం లక్ష్మీ. వహీద్ ఖాన్. ఖలీముద్దీన్ రాషాద్. మెరుగు రాజు గయాజుద్దీన్. సంతోష. రజిని సన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ మ్యాన్ ను కాదు.. కామన్ మ్యాన్ ను...

- పట్టభద్రుల అభివృద్ధి ధ్యేయంగా మీ ముందుకు వస్తున్న ఆశీర్వదించండి
- మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి
- విద్యను వ్యాపారం చేయలేదు సేవ చేస్తున్న
- కార్యకర్తలు కాదని కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్
- ట్రస్మా బలపరిచిన స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు



సిద్దిపేట పవర్ దినపత్రిక: విద్యను వ్యాపారం చేయలేదని సర్వీస్ చేస్తున్నానని మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. శుక్రవారం రోజు సిద్దిపేట ప్రెస్ భవన్లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు దేశంలో పలు రాష్ట్రాలకు చెందిన ప్రైవేట్ స్కూల్ మేనేజ్మెంట్ ప్రతినిధులు తన గెలుపు కోసం వివిధ ప్రాంతాల్లో ప్రచారం చేస్తున్నారని తెలిపారు బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలను కాదని వేలకోట్ల సంపాదించే కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి పార్టీలో కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించారు నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుతా లేదన్నారు తనను గెలిపిస్తే 6 సంవత్సరాలలో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి రిసోర్స్ సెంటర్లు ఏర్పాటు చేసి ఉచితంగా కోచింగ్ ఇచ్చి పట్టభద్రుల అభివృద్ధికి దోహదపడతానని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థులు వేల కోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారని




పట్టబద్రులు ఆలోచించాలన్నారు పట్టభద్రులను ఓటు అడిగే నైతిక విలువ లేని వారు కూడా ఈరోజు ఓట్లు అంటూ వస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ తుంగలో తొక్కయని అన్నారు 272 మండలాలు తిరిగిన వ్యక్తి తానని ప్రతి వారి సమస్యను తెలుసుకున్నానని ముఖ్యంగా జూనియర్ లాయర్లకు స్టైఫండ్ ఇచ్చేలా కృషి చేస్తానని ప్రైవేట్ టీచర్లకు ఐదు లక్షల ఆరోగ్య భీమా ఐదు లక్షల ఇన్సూరెన్స్ వచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ఇప్పుడు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగించలేకపోతున్నారని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని బెస్ట్ అవైలబుల్ స్కూల్ లకు సంబంధించిన నిధులు గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్నాయని వాటిని కూడా త్వరగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ముఖ్యంగా పత్రిక సోదరులకు ఇస్తానన్న హామీలు కూడా తుంగలో తొక్కారని తనను అధిక మెజారిటీతో గెలిపిస్తే పత్రిక విలేకరులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కావచ్చు వాళ్ళ పిల్లల చదువుల్లో రాయితీలను కావచ్చు వచ్చేలా కృషి చేస్తానని అన్నారు. ఉన్న డబ్బును కాపాడడానికి ఆస్తులు పెంచుకోవడానికి ఎమ్మెల్సీగా పోటీ చేయడం లేదని సేవ చేయడానికి మీ ముందుకు వచ్చానని ఆశీర్వదించండి అని అన్నారు ఈ ఎలక్షన్లు ముఖ్యంగా కామన్ మ్యాన్ కు కార్పొరేట్ మ్యానుకు మధ్య జరుగుతుందని అన్నారు. పార్టీలను చూసి గాని కులాలను చూసి గాని ఓట్లు వేయకండి సేవా గుణం ఉన్న వ్యక్తిని నేనని అన్నారు. కొంతమంది వ్యక్తుల వల్ల రాజకీయాలంటేనే డబ్బు అనే అభిప్రాయం ప్రజల్లో నాటుకుపోయిందని దీన్ని మార్చడానికి తాను ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న అని అన్నారు. రాష్ట్రంలో ఉన్న వందలాది ట్రస్మా సంఘంలోని పాఠశాలలన్నీ తనకు మద్దతు ప్రకటిస్తున్నాయని అన్నారు గత కరోనా సమయంలో ప్రైవేట్ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు 25 కిలోల బియ్యం రెండు వేల రూపాయల నగదు ప్రభుత్వం నుండి తాను ఇప్పించిన విషయం ప్రైవేటు పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులు మరిచిపోలేదని ఎక్కడికి వెళ్లినా తనకు గుర్తు చేస్తున్నారని చేసిన మేలు గుర్తుంచుకుంటామని చెబుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన రాజకీయాలకు ఆరోగ్యకరమైన కోటికి చిరునామాగా నేనున్నానని పట్టభద్రుడు నమ్మకంతో గెలిపించాలని కోరారు. సిద్దిపేటలోని వివిధ పాఠశాలలోని పట్టభద్రులను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా ట్రస్మా అధ్యక్షులు నాగిని నరసింహారెడ్డి, ట్రెజరరీ శ్రీధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సుభాష్, శైలేందర్ జిల్లా ఉపాధ్యక్షులు,కే నారాయణరెడ్డి రాష్ట్ర సలహాదారు మరియు ట్రస్మా భాద్యులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



సిద్దిపేట పవర్ దినపత్రిక: విద్యార్థులు చిన్నతనం నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సిద్దిపేట రేణుక నగర్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సరళ పద్మ అన్నారు. శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన విద్యార్థులకు స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించి అందరిని ఆకట్టుకున్నారు. కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు సూచించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా కాల్వపల్లిలో బేతెస్థ 8 వ వార్షికోత్సవం

గరిడేపల్లి మండల కేంద్రం కాల్వపల్లి గ్రామములో ఘనంగా బేతెస్థ 8వ వార్షికోత్సవం బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ -కరుణ శ్రీ లు కేక్ కట్ చేసి భక్తులకు ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ యొక్క కార్యక్రమంనకు ముఖ్య అతిధులుగా పాస్టర్ సి. హెచ్. శ్యాం ప్రసాద్ ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాల కో ఆర్డినేటర్ పాల్గొని క్రీస్తూ ప్రేమను పంచారు. ఈ కార్యక్రమంను పాస్టర్ రెవ. ఏర్పుల క్రిస్టోఫర్ నడిపించడు.అనంతరం 200 మంది క్రైస్తవ భక్తులకు పేమ విందు ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ నియోజకవర్గ పాస్టర్స్ పెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. మీసా దేవసహాయం, సీనియర్ పాస్టర్ తలకప్పల దయాకర్,రెవ. డా.పంది మార్కు, రెవ ఉటుకూరి రాజు, పాస్టర్ కొండేటి లాజర్, పాస్టర్ మామిడి క్రిస్టోఫర్, పాస్టర్ దేవసహాయం, పాస్టర్ సొలొమోను లకు ఆత్మీయ సన్మానం శాలువాతో చేశారు.ఈ కార్యక్రమం లో సంఘ పెద్ద పిల్లి నాగేశ్వర్ రావు, వీరయ్య, సత్యం, మత్తయి, ఆశీర్వదం, యేసు రత్నం, శ్రీను నకిరేకంటి యోహాను, హేబెల్, బాబు తదితరులు పాల్గొన్నారు.

